**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

ప్రచురణార్థం/ప్రసారార్థం :

విజయవాడ,
**తేది : 25 జూలై, 2022.**

పోలవరం ప్రాజెక్టు ప్రధాన డ్యాం నిర్మించే చోట డయాఫ్రం వాల్స్‌కు మధ్య ఏర్పడ్డ పెద్ద గ్యాప్‌లు, నదీ గర్భం కోతకు గల కారణాలను వెలికితీసేందుకు నిపుణులతో విచారణ కమిటీని వేయాలని సిపిఐ(ఎం) రాష్ట్ర కమిటీ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నది.

ఈ విషయంపై అధికార, ప్రతిపక్ష పార్టీల మధ్య తీవ్ర స్థాయిలో వాదోపవాదాలు, పరస్పర ఆరోపణలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో ప్రాజెక్టు కాఫర్ డ్యాం వద్ద ఏర్పడ్డ గ్యాప్‌లకు ప్రకృతి వైపరీత్యాలు కారణం కాదని మానవ తప్పిదమేనని హైదరాబాద్ ఐఐటి నిపుణులు తేల్చి చెప్పినట్లుగా వార్తలు వచ్చాయి. దీనిపై ప్రజలకు వాస్తవాలు తెలియజేయాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే.

ఈ విషయంపై నిపుణులతో విచారణ కమిటీని వేసి వాస్తవాలు వెల్లడించాలని, ప్రాజెక్టు పనులలో బాధ్యతారహితంగా వ్యవహరించిన కాంట్రాక్టర్లు, అధికారులపై చర్యలు తీసుకోవాలని, భవిష్యత్తులో ఇలా జరుగకుండా తగు నివారణా చర్యలు తీసుకోవాలని సిపిఐ(ఎం) రాష్ట్ర కమిటీ కోరుతున్నది.

**(వి.శ్రీనివాసరావు)**
రాష్ట్ర కార్యదర్శి